నవతెలంగాణ 1

మహబూబ్‌నగర్

సోమవారం | మార్చి 18, 2024 | www.navatelangana.com

ప్రభుత్వ సలహాదారు నరేందర్ రెడ్డిని కలిసిన గెస్ట్ లెక్చలర్స్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



గచ్చిబౌలిలోని రోలింగ్ హిల్స్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు శ్రీ వేం నరేందర్ రెడ్డి గారిని ఆదివారం ప్రభుత్వ డిగ్రీ , ఇంటర్ కళాశాలల గెస్ట్ లెక్చలర్లు కలిశారు. ఆటో రెన్యువల్ ,కన్సాల్డేడ్ పే , కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ఇచ్చిన హామీలను ఈ ప్రజా ప్రభుత్వంలో అమలు చేయాలని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించి నేను సీఎం దృష్టికి తీసుకెళ్తానని చెప్పడంతో పాటుగా విద్యా కమిటీ మెంబెర్రైనా కోదండరాం, చిన్నారెడ్డి ని కలిసి సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్తేనని తెలిపారు. ప్రభుత్వం ద్వారా పరిష్కారం చూపే విధంగా అందరం ప్రయత్నిస్తామని చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు కొర్ర ఈశ్వర్ లాల్, పీజీ గెస్ట్ లెక్చలర్ల జనరల్ సెక్రటరీ వేణుగోపాల్ రెడ్డి,ఆర్గనైజింగ్ సెక్రటరీ కరుణాకర్ , లెక్చలర్స్ కిషోర్ ,హేము నాయక్, వెంకటేశ్వర్లు ,ఇంటర్ గెస్ట్ లెక్చరర్స్ శ్రీధర్ ,ఆచారి, యాదయ్య పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం..

నవతెలంగాణ రాజాపూర్


రాజాపూర్ మండలంలోని రంగారెడ్డిగూడ గ్రామనికి చెందిన గిర్దిమిని రాములమ్మ(59) అనారోగ్యంతో మరణించారు. మృతికి సంతాపం తెలిపిన బీఆర్ఎస్ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి.రాములమ్మ అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు చించోడ్ అభిమన్యు రెడ్డి ఐదు వేలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు. కార్యక్రమంలో యాదగిరి, ప్రశాంత్ రెడ్డి, బైరమోని కృష్ణయ్య, శ్రీను, రమేష్, విజయ్



నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆశావాహుల్లో ఆనందం

తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలవడానికి కృషిచేసిన నాయకులకు కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు ఇచ్చి సంతోష పెడుతున్నది. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి కృషిచేసిన మరి కొంత మందికి అవకాశాలు కల్పించాల్సింది. ఇప్పటివరకు రాష్ట్రస్థాయి కార్పొరేట్ గిడ్డంగులకు సంబంధించిన పదవులకు నాయకులను ఎంపిక చేశారు. జిల్లా స్థాయిలో ఉండే వివిధ అధ్యక్ష స్థానాలను సైతం భర్తీ చేస్తే నిజమైన నాయకులకు న్యాయం జరుగుతుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అయితే నామినేటెడ్ పదవులు ఇచ్చే ముందు అర్హతలను బట్టి పదవులు ఇవ్వాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఏ అర్హతలు లేని అభ్యర్థులను ఎంపిక చేస్తే ఆయా రంగాలు కుంటుబడతాయని విమర్శలు ఉన్నాయి.



- హామీల మేరకు అవకాశాలిస్తున్న అధిష్టానం
- సీఎం సొంత జిల్లాకు ఎక్కువగా అవకాశాలు
- త్వరలోనే మరి కొంతమందికి అవకాశాలు
- కల్వకుర్తిలో రాఘవేందర్ రెడ్డి
- మహబూబ్‌నగర్ నుంచి ఎంపీ వెంకటేష్, సంజీవ్ ముదిరాజ్

నవతెలంగాణ- మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

పాలమూరు జిల్లా లోనే కాదు ఉమ్మడి జిల్లాలో సైతం ఆశావాహుల కు అవకాశాలు కల్పించే పనిలో నాయకులు ఉన్నారు. నేతలకు మరో మూడు కార్పొరేషన్ చైర్మన్ పదవులు దక్కాయి. ఈ మేరకు ఈ నెల 14వ తేదీన రూపొందించిన జాబితా విడుదల అయ్యింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్ రెడ్డికి పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ పదవి లభించింది. కొల్లాపూర్ జగదీశ్వరరావుకు స్టేట్ ఎడ్యుకేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పదవి దక్కగా, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేన రెడ్డికి స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ పదవి తగ్గింది. ఇప్పటికే మాజీ ఎంపీ జితేందర్ రెడ్డికి కేబినెట్ హోదాతో కూడిన ఢిల్లీలో అధికార ప్రతినిధి, ప్రభుత్వ సలహాదారు పదవులు లభించగా, డాక్టర్ చిన్నారెడ్డికి ప్రణాళికా సంఘం ఉపాధ్యక్ష పదవి వచ్చింది. ఉబేద్ ఉల్లా పుత్వాలకు రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ పదవి దక్కిన విషయం పాఠకులకు విధితమే. ఇప్పుడు కొత్తగా మరో ముగ్గురికి కీలక పదవులు లభించడం పట్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణులలో నూతన ఉత్సాహం నెలకొంది. పొల్యూషన్ బోర్డ్ చైర్మన్గా బాలాజీ సింగ్ ఠాగూర్ కు అవకాశం కల్పించారు. మాజీ ఎంపీ మల్లు రవికి సైతం ఢిల్లీ అధి కార ప్రతినిధిగా బాధ్యతలు ఇచ్చారు. వీటితోపాటు ఇంకా అనేక పదవులు భర్తీ చేయాల్సింది.ముఖ్యంగా జిల్లాల్లో గ్రంథాలయ చైర్మన్ మార్కెట్ చైర్మన్ డైరెక్టర్ పదవులను భర్తీ చేయాల్సింది. గతంలో గ్రంథాలయ చైర్మన్ గా అనుభవం లేని వారిని నియమించాలనే విమర్శలు వచ్చాయి. సాహిత్యం మీద పుస్తకాల మీద ఎటువంటి అనుభవం లేని వ్యక్తులను గ్రంథాలయ చైర్మన్ గా నియమిస్తే వచ్చే ప్రయోజనం ఏమీ లేదు. మార్కెట్ చైర్మన్ గా వ్యవసాయ అనుభవం లేని వ్యక్తులు నియమిస్తే రైతులకు ప్రయోజనం సూన్యం. అందుకే అనుభవం కలిగిన వ్యక్తులను ఆయా రంగాల్లో నియమించాలని పలువురు మేధావులు తెలిపారు.

నూతన ఉత్సాహం : రెండు దశాబ్దాల పాటు అధికారంలో ఉండి ఇప్పుడు ప్రతిపక్షానికి పరిమితమైంది. ముఖ్యంగా అధికారంలోకి రావడానికి కృషి చేసిన కార్యకర్తలు ఇప్పుడు ఏదైనా అవకాశం రాకపోతుందా అని ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా మహబూబ్‌నగర్ జిల్లాలో 14 నియోజకవర్గాలలో 12 స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధించింది. ఇంత పెద్ద మొత్తంలో విజయం సాధించడానికి కృషిచేసిన కాంగ్రెస్ నాయకులకు ఇప్పుడు ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంది. అయితే కార్యకర్తలు మాత్రం ఇబ్బందిగా ఉన్నారు. గెలవడానికి కాంగ్రెస్ కార్యకర్తలను వదిలి బీఆర్ఎస్ వారిని దగ్గరకు తీసుకుంటున్నారని విమర్శలు వస్తున్నాయి. ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ దగ్గర ఉదయం నుంచి సాయంకాలం వరకు గెలుపుకు ఏమాత్రం సంబంధం లేని వారు ఉంటున్నారు. ముఖ్యంగా గత ఎమ్మెల్యేల మాదిరిగానే కాంగ్రెస్ నుంచి గెలిచినవారు ప్రజలకు దూరమయ్యేలా వివరిస్తున్నారు. దీంతో అధికార బీఆర్ఎస్‌కు దగ్గర కాకుండా కాంగ్రెస్‌కు దూరం లేకుండా నాయకులు కొంతమంది సతమతమవుతున్నారు. కాంగ్రెస్ కు చెందిన ఎమ్మెల్యేలు మంత్రులు నిజమైన కార్యకర్తలను దగ్గరకు తీసుకోవాలని కోరుతున్నారు. కల్వకుర్తిలో కాంగ్రెస్‌కు గెలుపు కోసం కృషి చేసిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, మహబూబ్‌నగర్లో ఎన్ పీ వెంకటేష్ ,సంజీవ్ ముదిరాజ్ తదితర నాయకులు అవకాశాలు ఇవ్వాలని కార్యకర్తలు కోరుతున్నారు.

కార్పొరేషన్ పదవుల్లో క్రైస్తవులను విస్మరించిన కాంగ్రెస్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన కార్పొరేషన్ పదవులలో దళిత క్రిస్టియన్లకు ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమయిందని దళిత క్రిస్టియన్ దండోరా ఉమ్మడి జిల్లా కన్వీనర్ మామిడి సామెల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. శాసనసభ ఎన్నికలలో 100శాతం దళిత క్రిస్టియన్ ఓట్లు కాంగ్రెస్కు వేశారని తెలిపారు.అలాంటి వాళ్లకు పదవులు ఇవ్వకపోవడం సరైనది కాదన్నారు. ఇప్పటికైనా రాస్త్రా ముఖ్యమంత్రి దళిత క్రిస్టియన్ల పై దృష్టి సారించి నామినేట్ పదవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఆర్థిక సాయం అందజేత



నవతెలంగాణ రాజాపూర్

రాజాపూర్ మండలంలోని నర్సింగ్ తండా గ్రామ పంచాయతీలోని ఇబ్రహీంపల్లి గ్రామంలోని భోగపు వెంకటమ్మ(65) అనారోగ్యంతో మరణించారు.మృతికి సంతాపం తెలిపిన బీఆర్ఎస్ యూవనేత చించోడ్ అభిమన్యు రెడ్డి.వెంకటమ్మ అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5వేల ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ ఉప సర్పంచ్ల సంఘం ప్రధాన కార్యదర్శి మొగిలి మహిపాల్, వార్డ్ మెంబర్ లక్ష్మయ్య గ్రామ కో ఆప్షన్ మెంబెర్ గిరి, యువసేన నాయకులు జంగయ్య, చెన్నయ్య, రామక్రిష్ణ, యాదయ్య, గ్రామ పెద్దలు కొమ్ము చెన్నయ్య, రాములు, నర్సిములు, నాయకులు, యువసేన సభ్యులు పాల్గొన్నారు.

గిరిజనాభివృద్ధి సంస్థ చైర్మన్ కు ఘన సన్మానం



నవ తెలంగాణ మహబూబ్ నగర్

రాష్ట్ర గిరిజన అభివృద్ధి సంస్థ చైర్మన్ గా నియమితులైన రాష్ట్ర కాంగ్రెస్ ఆదివాసీ విభాగం అధ్యక్షులు బెల్లయ్య నాయక్‌ను ఆదివారం హైదరాబాదులోని ఆయన నివాసంలో పలువురు ఉమ్మడి జిల్లాకు చెందిన ఎస్టీసెల్ నాయకులు ఘనంగా సన్మానం చేశారు. పార్టీ పటిష్టత కోసం నిరంతరం పనిచేస్తున్న బెల్లయ్య నాయక్ కు గిరిజన అభివృద్ధి సంస్థ చైర్మన్ గా నియమించడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ,డిప్యూటీ సీఎం మల్లు ,భట్టి విక్రమార్క, మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మహబూబ్నగర్ జిల్లా ఆదివాసీ కాంగ్రెస్ అధ్యక్షులు లింగంనాయక్, గద్వాల జిల్లా అధ్యక్షులు శివనాయక్, మహబూబ్నగర్ పట్టణ అధ్యక్షులు రవినాయక్, జిల్లా కోకన్వీనర్ రాంచందర్ నాయక్, కొల్లూరు ఎంపీటీసీ తులసిరాంనాయక్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ధిక్కార స్వరానికి ప్రతీక "గద్దెనెక్కినంక

నవ తెలంగాణ మహబూబ్ నగర్

పాలమూరు యువకవి కె.పి..లక్ష్మీనరసింహ రచించిన " గద్దెనెక్కినంక " దీర్ఘ కవిత ధిక్కార స్వరానికి ప్రతీక అని పలువురు వక్తలు పేర్కొన్నారు. పాలమూరు సాహితి, పాలమూరు యువకవుల వేదిక సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం మహబూబ్ నగర్ పట్టణ కేంద్రంలో గల లుంబిని హైస్కూలులో " గద్దెనెక్కినంక " పుస్తకావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా, ఆవిష్కర్తగా విచ్చేసిన ప్రముఖ కవి వల్లభాపురం జనార్ధన మాట్లాడుతూ లక్ష్మీనరసింహ రచించిన "గద్దనెక్కినంకొ" పుస్తకంలో కవి మనువు సృష్టించిన చాతుర్వర్ణ వ్యవస్థలోని లోపాలను ఆవిష్కరిస్తూ రచన చేశారన్నారు. వచన కవిత నుంచి దీర్ఘ కవితలోకి అరంగేట్రం చేసిన లక్ష్మీనరసింహను అభినందించారు. సభకు అధ్యక్షత వహించిన పాలమూరు సాహితి అధ్యక్షులు డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్ మాట్లాడుతూ లక్ష్మీనరసింహ కవిత్వం సమకాలీనతను ప్రతిబింబిస్తుందన్నారు. సమాజంలోని రుగ్మతలను అంశాలుగా తీసుకుని రచనలు చెయ్యడం అభినందించదగ్గ విషయమన్నారు. కాలంతో పాటు నడుస్తున్న కవియని ప్రశంసించారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన కె. లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగాన్ని కొందరు భ్రష్టు పట్టించడం దురదృష్టకరమన్నారు. సమసమాజాన్ని కాంక్షించిన అంబేద్కర్ ఆలోచన విధానాన్ని కొందరు భ్రష్టుపట్టిస్తున్నారన్నారు. మరొక అతిథి డా. పరిమళ మాట్లాడుతూ లక్ష్మీనరసింహ కవిత్వంలో ఆవేదన, ఆక్రోశం కనిపిస్తుందన్నారు. సమాజంలో మనుషులు కుల, మతపరంగా విభజన రేఖలు గీసుకుని జీవిస్తుండబం దురదృష్టకరమన్నారు. సమాజంలో మనుషులంతా ఒకటేననే భావనను వ్యక్తపరిచారు. పుస్తక సమీక్ష చేసిన వితలాపురం పుష్పలత మాట్లాడుతూ మనువు సృష్టించిన చాతుర్వర్ణ వ్యవస్థలో ఇంకా బతుకుతున్నామన్నారు. నేటి కంప్యూటర్ యుగంలోనూ మనుషులు మారలేకపోవడం సమాజ దైన్యాన్ని తెలియజేస్తుందన్నారు. గ్రంథ స్వీకర్త, ప్రముఖ న్యాయవాది బెక్కెం జనార్ధన్ మాట్లాడుతూ నేటి ఆధునిక యుగంలోనూ ఇంకా మనుషులు కుల, మత చట్రంలో బతుకుతుండడం బాధేస్తుందన్నారు. మూడు శాతంలేని వారే ప్రజాస్వామ్యాన్ని పరిపాలిస్తుండడం శోచనీయమన్నారు. కార్యక్రమ సమన్వయకర్త, యువకవి బోల యాదయ్య మాట్లాడుతూ లక్ష్మీ నరసింహ కవిత్వంలో ప్రధానంగా గాఢత కనిపిస్తుందన్నారు. కార్యక్రమంలో పొన్నగంటి ప్రభాకర్, ఖాజా మైనోద్దీన్, పులి జమున, కె.ఎ.ఎల్. సత్యవతి, రావూరి వనజ, గుడిపల్లి నిరంజన్, వహీద్ ఖాన్, ఎదిరేపల్లి కాశన్న, ముచ్చర్ల దినకర్ తదితరులు పాల్గొన్నారు.



సైబర్ మాయలో యువకులు

- మండల ఆయా గ్రామాలలో రూ.లక్షలో నష్టపోయిన యువకులు
- లబోదిబోమంటున్న బాధితులు

నవతెలంగాణ - మహమ్మదాబాద్

సమాజంలో సైబర్ మోసాలు ఎంతో జరుగు తున్న విషయాలు తెలిసి కూడా...మండలంలోని సైబర్ మోసాలకు యువత బలై లక్షల రూపాయలు నష్టపోయారు. ఫేక్ కంపెనీలు వివిధ పేర్లతో వెబ్సైట్లు నిర్వహించి. కంపెనీలో పెట్టుబడులు పెడితే వాటికి రెట్టింపు డబ్బులు వస్తాయని ఆశ చూపి గ్రామీణ యువత ను బురిడీ కొట్టించారు. వివరాల్లోకి వెళితే మహమ్మదాబాద్ మండల కేంద్రంతో పాటు నంచర్ల, ఆయా దాదాపు100 మంది యువకులు ఆన్లైన్ లో దాదాపు రూపాయలు కోటి వరకు అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి మోసపోవడం మండలంలో చర్చనీయాంశంగా మారింది. అప్పులు చేసి కంపెనీ లో పెట్టుబడులు పెట్టిన బాధితులు ఎవరికి చెప్పు కోలేక తమలో తాము మదన పడుతున్నారు. దీనిపై పోలీ సులకు ఫిర్యాదు చేయడానికి కూడా జంకు తున్నారు. కంపెనీ వాళ్లు మొదటగా రూ. 800 మొదలుకొని



రూ. లక్ష వరకు పెట్టుబడులు పెట్టించి పెట్టిన డబ్బులు ప్రతిరోజు కొంత డబ్బును వారి అకౌంట్లో జమ చేసేవారు. ప్రతిరోజు డబ్బులు అకౌంట్లో జమ కావడంతో వారిలో ఆశలు పెరిగి మొదట రూ.3 వేలు,రూ.5 వేలు పెట్టినవారు ఆ తర్వాత .రూ26 వేలు,రూ. లక్ష వరకు ఇలా అప్పులు చేసి కంపెనీలో పెట్టుబడి లు పెట్టారు. వారం రోజుల కిందట కంపెనీ నుంచి ఆకర్షణ ఏమైనా ఆపాలకు ప్రకటించడంతో బాధితులు మరింత ఉత్సాహంగా పెట్టుబడులు పెట్టడమే కాకుండా స్నేహితులు, తెలిసిన వారితో పెట్టుబడులు పెట్టించారు.రూ.3 వేలు పెడితే రూ.12 వేలు ఇస్తామని,రూ.12 వేలు పెడితే,రూ.30 వేలు ఇస్తామని ఇలా ఆపాలరు ప్రకటించి ఒక్కొక్కరి దగ్గర నుంచి రూ.50వేల నుంచి రూ. లక్ష వరకు పెట్టు బడులు పెట్టించుకున్నారు. డబ్బులు పెట్టించిన 24 గంటల్లో అకౌంట్లో డబ్బులు జమ కావాల్సి ఉండగా నాలుగు రోజులు గడుస్తున్న ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా వారి అకౌంట్లో జమ కాలేదు. సంబంధిత కంపెనీ వాట్సఅప్ గ్రూప్లో క్రియేట్ చేసి అందులో పెట్టుబడులు పెట్టిన వారి గ్రూపులో యాడ్ చేశారు. గ్రూప్ అడ్మిన్ లో కంపెనీ వారు ఉండటమే కాకుండా గ్రూపులో ఉన్న ఎవరు ఎలాంటి మెసేజ్ పెట్టడానికి వీలు లేకుండా గ్రూప్ అడ్మిన్లు చెప్పినట్లు సభ్యులు నడుచుకునేవారు ఇంతే కాకుండా వారి ఫోన్ నెంబర్లు కూడా కలవకుండా జాగ్రత్తలు తీసుకున్నారు ఒక్కసారి వెబ్సైట్ మూసివేస్తే కస్టమర్లకు అనుమానం వస్తుందని రోజుకు ఏదో ఒకటి ఆశ చూపుతూ ఒకరి ఇద్దరు అకౌంట్లో రూ.110 చొప్పున డబ్బులు జమ చేస్తున్నట్లు బాధితులకు చెబుతున్నారు మరో వెయ్యి రూపాయలు కంపెనీ అకౌంట్ లో వేస్తే రూపాయలు ఐదువేలు ఇస్తామని రూపాలు 2000 జమ చేస్తే 10,000 ఇస్తామని ఇలా రోజూ టెస్ట్ పెడుతూ సామాన్యుడులను మోసం చేస్తున్నట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. పోయిన డబ్బులు తిరిగి అకౌంట్లో జమవుతాయా లేదా బాధితులు ఎదురుచూస్తున్నారు.

కాంగ్రెస్ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- ఎమ్మెల్యే ల కంటే అధిక మెజారిటీతో ఎంపీ అభ్యర్థులను గెలిపించాలి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్‌కి చెందిన యాదవ యువ నాయకులు మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా యాదవ సోదరులకు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు ఆదేశాను సారం వివిధ పార్టీలకు చెందిన నాయకులను, కార్యకర్తలను పార్టీలో చేర్చుకోవడం జరుగుతుందన్నారు. పార్టీ లో చేరిన ఏ కార్యకర్తకు అయి నా సముచిత స్థానం కల్పించి, బాధ్యతలు కూడా అప్పగిస్తాం అని ఆయన స్పష్టం చేశారు. రాబోయే ఎంపీ ఎన్నికల్లో, ఎమ్మెల్యే ఎన్నికల్లో కంటే ఎక్కువ మెజారిటీతో మహబూబ్ నగర్,నాగర్ కర్నూలు ఎంపీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి బహుమతి గా ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ని బూత్ స్థాయి నుంచి బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. మహబూబ్ నగర్ మున్సిపల్టీ లోని 49 కౌన్సిలర్ లను రాబోయే ఎన్నికల్లో గెలిపించుకోవాలన్నారు. సర్పంచ్ ఎంపీటీసీ ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థు లను గెలిపించాలని ఆయన కోరారు. బీఆర్ఎస్ పార్టీ లో కేవలం ఆ కుటుంబ సభ్యులే మిగులుతారని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలను బెదిరించి, పీడించిన బీఆర్ఎస్ నాయకులు ఒక్కొక్కరు ఇక జైలు పాలు కాక తప్పని పరిస్థితి అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, కాంగ్రెస్ నాయకులు ఎన్పి వెంకటేష్, మారేపల్లి సురేందర్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, సిజె బెనహర్, సుధాకర్ రెడ్డి, ముకుంద్ రమేష్, రాములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



ఏళ్ల నుండి ఎదురుచూపులే...!

- రేషన్ కార్డు నోచుకోని వైనం
- త్వరలో ఇస్తామంటున్న ప్రభుత్వం

నవతెలంగాణ- ఆత్మకూరు

ప్రభుత్వం అప్పటినుండి ఇప్పటివరకు ఎలాంటి ప్రక్రియ చేయలేకపోవడంతో చాలామంది ప్రజలు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల పథకాలకు దరఖాస్తు చేసుకోలేక పోయారు రాష్ట్రంలో దాదాపు 90 లక్షల మంది లక్షల కార్డులు ఉన్నట్లు అంచనా. గతంలో రేషన్ కార్డులు 2014 ఆగస్టు 19 నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే ఆధారంగా నూతన రేషన్ కార్డుల జారీ ప్రక్రియ అప్పటి ప్రభుత్వం చేపట్టింది, అప్పట్లో సమగ్ర కుటుంబ సర్వేలో పేర్కొన్న విధంగా రేషన్ కార్డులు నమోదు ప్రక్రియ చేసిన సందర్భంలో భూస్వాములకు పెద్ద పెద్ద వ్యాపారస్తులకు పెద్ద వాహనాల వారికి నమోదు ప్రక్రియ చేయలేదు, కానీ కొన్ని రోజుల తర్వాత అప్పట్లో రేషన్ డీలర్ల ద్వారా ఆన్లైన్ నమోదు ప్రక్రియ కొనసాగించారు. అయితే డీలర్లకు కేవలం సరుకుల అమ్మకం ద్వారా కమిషన్



ద్వారా కొనసాగించేవారు ,అయితే అట్టి సందర్భంలో అందరికీ రేషన్ కార్డు నమోదు చేయిం చినట్లు సమాచారం. దీనితో రేషన్ కార్డుల సంఖ్య విపరీతంగా పెరిగిపోయింది. జనాభాలో 40శాతం ఇవ్వవలసిన రేషన్ కార్డులు 90శాతం కు ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించింది. రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిలుపుదల చేసింది. నిలుపుదల చేసినప్పటికీ ఆన్‌లైన్‌లో చాలామంది ప్రజలు మండల జిల్లా కేంద్రాలలో కార్యాలయాలు ఇచ్చారు.అలాగే ఇటీవల దరఖాస్తు చేసుకున్న వారికి కొత్త కార్డులు మంజూరు చేయడానికి దృష్టి పెట్టింది దీనితో ప్రజలు ఆశతో ఎదురు చూస్తున్నారు. ఇప్పటికైనా ఏళ్ల నుంచి ఎదురుచూపులు ఫలితం లభిస్తుందని, ప్రజలు ఆశాభావంతో ఎదురు చూస్తున్నారు.

దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారికి రాష్ట్ర ప్రభుత్వం వివిధ పథకాలకు మరియు ఆహార ధాన్యాలకు ఇచ్చే రేషన్ కార్డు గత కొన్ని ఏళ్ల నుండి కొత్తవారికి రేషన్ కార్డుల మంజూరు , చేర్పులు మార్పులు చేయడం లాంటివి నిలుపుదల చేసింది. గతకుండేళ్ల నుండి ప్రభుత్వం నిలుపుదల చేసింది. కానీ ఆన్‌లైన్‌లో నిలుపుదల చేయకపోవడంతో చాలామంది ప్రజలు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్నారు. వివిధ మండలాలు జిల్లా కేంద్రాలలో దరఖాస్తులు పెండింగ్లో దాదాపు ప్రతి జిల్లా నుంచి 50 వేల దరఖాస్తులు పెండింగ్లో ఉన్నట్లు సమాచారం. అంతేనా రాష్ట్ర మొత్తం తొమ్మిది లక్షలకు పైగా దరఖాస్తులు పెండింగ్లో ఉన్నట్లు అంచనా.

2
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వనపర్తి
సోమవారం | మార్చి 18, 2024 | www.navatelangana.com

వనపర్తిలో తెలంగాణ రాష్ట్ర స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలు

నవతెలంగాణ- వనపర్తి రూరల్



వనపర్తి లో మే 1, 2 తేదీలల్లో కిక్ బాక్సింగ్ రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించడం జరుగుతుందని అధ్యక్షుడికి శేఖర్ ఒక ప్రకటనలోతెలిపారు ఆదివారం హైదరాబాదులో తెలంగాణ రాష్ట్ర కిక్ బాక్సింగ్ అసోసియేషన్ సమావేశం నిర్వహించారని ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర స్థాయి కక్ బాక్సింగ్ పోటీలను నేషనల్ సెలక్షన్ నిర్వహించాలన్నారు. అందుకుగాను వనపర్తి లోని శ్రీ లక్ష్మీ కృష్ణ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించాలని నిర్ణయించామన్నారు. ఈ పోటీలకు సంబంధించిన కరపత్రాన్ని సినిమా హీరో సుమన్ తల్వార్ ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర కిక్ బాక్సింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రామాంజనేయులు జనరల్ సెక్రెటరీ మహిపాల్ ఉపాధ్యక్షులు నర్సింగరావు కరాటే శేఖర్ లు కరపత్రాన్ని విడుదల చేశారు ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కిక్ బాక్సింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ ఎం శివకృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడికి ఘన సన్మానం



వనపర్తి : వనపర్తి విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ చిన్నారెడ్డి ని ఆదివారం కలిసి ఘనంగా సన్మానించారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో విశ్వబ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలపై గత బీఆర్ఎస్ ప్రభుత్వం విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసి 250 కోట్ల రూపాయలు విశ్వబ్రాహ్మణ జాతికి ఇస్తామని ప్రకటించి ఇవ్వలేదన్నారు.నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వ ఆధ్వర్యంలో విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షులు పరమేశ్వర చారి, టౌన్ అధ్యక్షులు పి. వెంకటాచారి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వేణాచారి, బులియన్ మార్చంట్ ప్రధాన కార్యదర్శి డి. వేణు ఆచారి, రాష్ట్ర నాయకులు సత్యనారాయణ చారి, ఎన్. మాధవాచారి పాల్గొన్నారు.

23న భగత్ సింగ్ వర్ధంతి



నవతెలంగాణ -ఆత్మకూరు

అమరచింత మండల కేంద్రంలో జరిగే సభను జయప్రదం చేయలని సీపీఐ(ఎం) మండల నాయకులు బి వెంకటేష్ పిలుపునిచ్చారు. మార్చి 23న భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా అమరచింత మండల కేంద్రంలో ప్రదర్శన సభ నిర్వహిస్తున్నామని , కనుక యువకులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. భగత్ సింగ్ అతి చిన్న వయసులోనే దేశ స్వాతంత్ర ఉద్యమంలో బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడి దేశం కోసం నా దేహం ముక్కలైన దేశాన్ని కాపాడుతామని భగత్ సింగ్ యువతకు పిలుపునిచ్చారని గుర్తుచేశారు.ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు మోహన్, రాజు ,నాగరాజు, రాకేష్ ,శివకాంత్, మల్లేష్ ,రఘు ,తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ సుజాత నియామకం హర్షణీయం

నవతెలంగాణ- వనపర్తి



రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ గా తాండూర్ ప్రాంతానికి చెందిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కల్వ సుజాత నియామకం హర్షిని యమని రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ప్రత్యేక ఆహ్వానితులు గోనూరు యాదగిరి గుప్తా, మహాసభ రాష్ట్ర వాణిజ్య సెల్ కార్యదర్శి మారం బాలకృష్ణ, జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి దాచ లక్ష్మీనారాయణ, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఆకుతోట దేవరాజ్ లు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలో పేద, మధ్య తరగతి ఆర్యవైశ్యులకు ఆర్యవైశ్య కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వం నుంచి వడ్డీ లేని రుణాలు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఆర్యవైశ్య మహిళకు సముచిత స్థానం కల్పించి నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కార్పొరేషన్ పదవి స్వీకరించిన కల్వ సుజాత కు కృతజ్ఞతలు తెలిపారు.

చలివేంద్రం ప్రారంభం



నవతెలంగాణ వనపర్తి రూరల్

వనపర్తి నియోజకవర్గ ప్రజలకు ఉచిత ఆరోగ్య సేవలు అందించి మంచి గుర్తింపు పొందిన డాక్టర్ జిల్లెల మాధవరెడ్డి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన అంబలి కేంద్రాన్ని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ఆదివారం ప్రారంభించారు.డాక్టర్ మాధవరెడ్డి వనపర్తి నియోజకవర్గం లో స్థిరస్థాయిగా ఉండే విధంగా ప్రతి వేసవికాలం అతని పేరు మీదుగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తుండడం ఆనవాయితని, అందులో భాగంగానే మాధవరెడ్డి స్మారకార్థం వనపర్తి రాజీవ్ చౌక్ లో రిలయన్స్ స్మార్ట్ పక్కల చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్టు ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్నారెడ్డి కుమారుడు, కాంగ్రెస్ యువ నాయకుడు, ఏఐపిసి స్టేట్ కోఆర్డినేటర్ జిల్లెల ఆదిత్య రెడ్డి., జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, కదిరే రాములు, మాజీ పట్టణ అధ్యక్షుడు లాయర్ కిరణ్, మత్స్యకార కమిటీ జిల్లా అధ్యక్షులు నందిమల్ల యాదయ్య, జిల్లా సేవాదళ్ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు, పెద్దమందడి మండల అధ్యక్షుడు పెంటన్న యాదవ్, జిల్లా మత్స్యకార ఉపాధ్యక్షుడు నరేందర్ కమ్మర్ మియా, మెంటం పల్లి రాములు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో తాటిపాముల ఎంపీటీసీ చేరిక

నవతెలంగాణ- వనపర్తి రూరల్

శ్రీరంగాపురం మండలం తాటిపాముల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ ఎంపీటీసీ సభ్యురాలు అంకె పర్వతమ్మ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు. ఈ సందర్భంగా ఆమెను పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో అంతే వెంకటయ్య, మాజీ సర్పంచ్ గంధం బజార్, బీరం రాజశేఖర్ రెడ్డి ,గోపాల్పేట మండల సర్పంచ్ల సంఘం మాజీ అధ్యక్షులు సత్యశిల్లారెడ్డి,కురుమన్న కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రేపు ఉచిత కంటి వైద్య శిబిరం.

నవతెలంగాణ -ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు ఈనెల 19న మంగళవారం నాడు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు ఉచిత కంటి వైద్యం నిర్వహిస్తున్నట్లు తిప్పడంపల్లి వైద్యాధికారి శరత్ ఒక ప్రకటనలు పేర్కొన్నారు. ఇట్టి ఉచిత కంటి వైద్య శిబిరానికి వచ్చేవారు 50 సంవత్సరాలు పైబడి ఉండవలెనని, వచ్చేటప్పుడు రేషన్ కార్డు, ఆధార్ కార్డు ,ఓటర్ కార్డు ఏదో ఒకటి తీసుకొని రావాలని ,కుటుంబ సభ్యుల సెల్ ఫోన్ నెంబర్ తీసుకొని రావాలని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇట్టి అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

ఘనంగా తపాలా ఉద్యోగుల 25వ ద్వై వార్షిక మహాసభ

నవ తెలంగాణ వనపర్తి రూరల్

వనపర్తి జిల్లాలో అఖిలభారత తపాలా ఉద్యోగుల సంఘం వనపర్తి డివిజన్ 25వ ద్వై వార్షిక మహాసభ విశ్రాంతి ఉద్యోగుల భవనంలో ఆదివారం నాడు నిర్వహించారు ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు యు మహేందర్ రాష్ట్ర కార్యదర్శి ఏ శ్రావణ్ కుమార్ మహబూబ్‌నగర్ డివిజన్ కార్యదర్శి ఆర్ రవీందర్ ,సీఐటీయూ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు మానుకోవాలన్నారు. తపాలా ఉద్యోగుల సంక్షేమం కొరకు ప్రభుత్వాలు పని చేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం డివిజన్ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎండి షరీఫ్ ,కార్యదర్శిగా వి శివకుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

సమస్యలు ఫుల్.. నిధులు నిల్

- గ్రామపంచాయతీలోనిధులు లేదు
- పరిశుద్ధ కార్మికులకు జీతాలు లేదు
- గ్రామపంచాయతీలో పెరిగిపోయిన సమస్యలు
- పట్టని అధికారులు





నవతెలంగాణ- పాన్‌గల్

పానగల్ మండలంలో 28 గ్రామపంచాయతీలు ఉండగా 28 గ్రామ పంచాయతీలకు పనిచేస్తున్న కార్మికులకు వేతనం చెల్లించలేదు 20 గ్రామపంచాయతీలో మంచినీటి సమస్య ఏర్పడింది గ్రామ ప్రజలు సమస్యను పరిష్కరించాలని స్పెషల్ అధికారులకు గ్రామ ప్రజలు తమ బాధలు చెప్పుకుందాం అధికారులు రావడం లేదు గ్రామ ప్రజలు తమ ఆవేదని వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు గ్రామ పంచాయతీలు నిధులు కేటా యించి గ్రామాలు నెలకొన్న సమస్యను పరిష్కరి ంచాలని గ్రామ ప్రజలు ప్రభుత్వాన్ని కోరారు. గత సంవత్సరం నుంచి జీపీలకు రావలసిన నిధులు రావడం లేదని సర్పంచులు గతంలో అన్నారు. అప్పులు చేసి గ్రామ పంచాయతీ పనులు చేశామన్నారు. వారి సమస్యలు పరిష్కరి స్తామని నూతన ఏర్పడిన ప్రభుత్వం హామీ ఇచ్చారు ఈ ప్రభుత్వం వచ్చి మూడు నెలలుగా గడుస్తున్న ప్పటికీ గ్రామ పంచాయతీలకు నిధులు రాలేదు గత సర్పంచులు చేసిన పనులకు బిల్లు రాలేదు గ్రామ పంచాయతీలో కనీసం పరిశుద్ధ కార్మికులకు ఇచ్చే వేతనం లేదు అయితే సర్పంచులు పోయిన తర్వాత స్పెషల్ అధి కారులకు చెక్ పవర్ ఇచ్చారు రెండు నెలలు గడుస్తున్న ప్పటికీ స్పెషల్ అధికారులకు నిధులు డ్రా చేసే అధికారాలు ఇవ్వలేదు. దీంతో గ్రామపంచాయతీలో సమస్యలు పెరిగిపోతున్నాయి ఒక దిక్కు ప్రభుత్వ కార్యదర్శిలకు మంచినీటి సమస్యలపై దృష్టిలో సాధిం చాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు గ్రామ పంచాయతీల కార్యదర్శులు మంచినీటి సమస్యను పరిష్కరిం చకపోతే తగును చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు. ప్రభుత్వాలు అధికారులు పెట్టిన టార్చర్ తట్టుకోలేక అప్పులు చేసి పనులు గ్రామ కార్యదర్శి చేయి స్తున్నారు. కొన్ని గ్రామపంచాయతీలకు డబ్బులు ఉన్నప్పటికీ ప్రభుత్వం నుండి నిధులు డ్రా చేసే అధికారాలు రాకపోవడంతో ప్రజలు అయోమయంలో ఉన్నామని తెలిపారు. గ్రామ పంచాయతీలకు ఉన్న పనులు చేయడానికి అధికారులు భయపడుతున్నారు గ్రామపంచాయతీ కార్మికులకు గత మూడు నాలుగు నెలల నుంచి వేతనం చెల్లించలేక తీవ్ర ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారు. అప్పులు చేసి తమ జీవనాన్ని గడుపుతున్న పరిస్థితి. అనేక గ్రామాల్లో ఉన్నాయి చాలా గ్రామాల్లో రేమోద్దుల, బుసిరెడ్డిపల్లి, కేతుపల్లి ఇలాంటి గ్రామాల్లో పరిశుధ్యంలో ఉంది. గత మూడు నెలలు గడిచిన జీతాలు ఇవ్వలేదు

చేసిన పనులకు బిల్లులు చెల్లించాలి

జిల్లా కలెక్టర్ గారికి పంచాయతీకి రావలసిన నిధులు కేటాయించాలని చేసిన పనులకు బిల్లులు చెల్లించాలని గ్రామాల్లో మంచినీటి సమస్యలను పరిష్కరించాలి. జిల్లా కలెక్టర్ వినతి పత్రం ఇచ్చాం.

పానగల్ మండల్ మాజీ సర్పంచ్



పరిశుద్ధ కార్మికులకు జనవరి నుండి మార్చి వరకు జీతాలు ఇవ్వలేదు

అప్పులు చేసి మా జీవనాన్ని గడుపుతున్న ప్రభుత్వం ఇవ్వాల్సిన జీతం. మూడు నెలల నుంచి ఇవ్వకపోవడం. పరిస్థితి దారుణంగా ఉంది. ఇప్పటికైనా ప్రభుత్వం పరిశుద్ధ కార్మికులకు జీతాలు ఏంటని చెల్లించాలి.

అప్పులు చేసి జీపీ భవనం ఏర్పాటు చేశాం



అప్పులు చేసిన ప్రభుత్వం గ్రామపంచాయతీకి నూతన భవనానికి 20 లక్షలతో నిర్మించాం. మాత్మగాంధీ ఉపాధి హామీ పథకం కింద మంజూరు 20 లక్షలతో అప్పుచేసి నూతన భవనాన్ని ఐదు మాసాల కిందట పూర్తి చేశావు. నీటి కూడా ఒక్క రూపాయి కూడా చెల్లించలేదు. గ్రామాల్లో కొంతమంది దగ్గర వడ్డీకి తెచ్చి గ్రామపంచాయతీ భవనాన్ని 20 లక్షలు గ్రామ అభివృద్ధికి పది లక్షలు 30 లక్షలు రూపాయలు ఖర్చు చేశాం. ప్రభుత్వం నుండి ఇలాంటి నిధులు రాలే రెండు మూడు నెలలు పైసలు రాకపోతే ఆత్మహత్యలు తప్పదు.

శాంతమ్మ, తెల్లరాళ్లపల్లి తండా మాజీ సర్పంచ్

గ్రామ పంచాయితీలకు నిధులు లేనందున గ్రామపంచాయతీ కార్మికులకు గత మూడు నాలుగు నెలల నుంచి ఇలాంటి వేతనం చెల్లించలేదు. అంతేకాకుండా స్పెషల్ అధికారుల పాలనలో గ్రామపంచాయతీ సమస్య లను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయింది. ఫిబ్రవరి రెండో తేదీన సర్పంచుల గడువు కావడంతో వారి స్థానంలో స్పెషల్ అధికారులకు ప్రభుత్వం బాధ్యతలు అప్పగించారు. దీంతో తాగునీటి సమస్య, పరిశుద్ధంలో ఇలాంటి పనులు చేయకపోవడం ప్రజలు తీవ్రత ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారు.

గ్రామాలు తాగునీటి సమస్య

వేసవి కాలంలో రావడంతో ఈసారి సరైన వర్షాలు లేకపోవడంతో భూగర్భ జలాలు ఎండగట్టిపోయి మంచి మంచి నీటి సమస్య ఏర్పడింది ఉన్న బోర్లు రిపేరింగ్ చేయడానికి నిధులు లేదు. భగీరథ స్కీం ద్వారా మంచి ముంచింటి అంది వలసిన ప్రభుత్వం వర్షాలు లేనందున భగీరథ వాటర్ సమస్య తీవ్రతరమైంది. నర్సరీ లో ఏర్పాటు చేసిన ముగ్గులు నీటి లేక ఎండిపోతుంది. ఇప్ప టికైనా ప్రభుత్వ స్పందించి మంచినీటి సమస్యలు లేకుండా తీర్చాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



ఉపాధి హామీ పనులు వేగవంతంగా చేయాలి

రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ అధికారులకు నిధులు డ్రా చేయడానికి ఇలాంటి అనుమతి రాలేదు గ్రామాల్లో ఉన్న మంచి నీటి పరిశుద్యం దాంతో పాటు ఉపాధి హామీ పనులు వేగ వంతంగా చేయాలని గ్రామంలో తాగినట్టు సమస్యలపై స్పెషల్ అధికారులు దృష్టి పెట్టాలని వారు సూచించారు.

పాన్‌గల్ ఎంపీడీవో

ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించే వరకు పోరాడుతాం

- సీఐటీయూ వనపర్తి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మండ్ల రాజు, పుట్ట ఆంజనేయులు



వనపర్తి : గ్రామ పంచాయతీ కార్మికులను వారి హెూదాలను బట్టి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించే వరకు పోరాడుతామని సిఐటియు వనపర్తి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మండ్ల రాజు, పుట్ట ఆంజనేయులు అన్నారు. వనపర్తి జిల్లా తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ వనపర్తి జిల్లా విస్తృత స్థాయి సమావేశం సిఐటియు జిల్లా కార్యాలయంలో గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు హనీఫ్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్య అతిథులుగా సిఐటియు వనపర్తి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు. మండ్ల రాజు, పుట్ట ఆంజనేయులు పాల్గొని ప్రసంగించారు. గ్రామ పంచాయతీ సిబ్బందికి గత నాలుగు, ఐదు నెలలబకాయి వేతనాలు తక్షణమే చెల్లించాలని, గ్రామ పంచాయతీ సిబ్బందినీ పర్మనెంట్ చేసే వేతనాలు చెల్లించాలన్నారు. కారోబార్ బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలన్నారు. మల్టీపర్పస్ వర్కర్స్ విధానం రద్దు చేయాలని, పీఎఫ్, ఈఎస్ఐ ప్రమాద బీమా ఇన్సూరెన్స్ తదితర సమస్యలు పరిష్కరించాలన్నారు. గ్రామాల్లో పారిశుద్యం, మంచినీటి సరఫరా, వీధిలైట్స్, డంపింగ్ యార్డ్స్, హరితహారం, పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠధామాలు తదితర పనుల్లో నిత్యం శ్రమిస్తూ గ్రామీణ ప్రాంతాల్లో ఎలాంటి అంటూ వ్యాధులు, అనారోగ్యాలు రాకుండా ప్రజలకు సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. వీరిలో అత్యధికలు దళితులు, బలహీన వర్గాలకు చెందిన పేద కార్మికులు ఉన్నారని తెలిపారు. చాలీచాలని వేతనాలతో అప్పులు చేసుకుని బతకాల్సిన పరిస్థితి రాష్ట్రంలో గ్రామ పంచాయతీ సిబ్బందికి ఏర్పడిందని ప్రభుత్వం పై మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఉద్యోగులకు నెలలో మొదటి రోజు వేతనాలు చెల్లిస్తుందని గొప్పలు చెప్పుకుంటుందని, కానీ గ్రామ పంచాయతీ కార్మికులకు ఐదు నెలలు గడుస్తున్న వేతనాలు చెల్లించకపోవడం దారుణమన్నారు. కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని, కాంట్రాక్టు విధానం రద్దుచేసి కార్మికులను పర్మనెంట్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతి నెల 5వ తేదీ లోపు వేతనాలుచెల్లించాలని, విధి నిర్వహణలో ప్రమాదం జరిగి మరణించిన సిబ్బంది కుటుంబానికి నష్టపరిహారం 10 లక్షలు ప్రభుత్వమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీని అమలు పోస్ట్ ఆఫీస్ బీమా పథకం ద్వారా చెల్లించాలన్నారు. సహజ మరణానికి ఇన్సూరెన్స్ ఐదు లక్షలు ఇవ్వాలని, ఎనిమిది గంటల పని, వారంతపు పండుగ, జాతీయ ఆర్జిత సెలవులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వేతనాలు చెల్లించకపోతే టిఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టిన గతే ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ కూడా పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్. జిల్లా సహాయ కార్యదర్శి సూర్యవంశం రాము. సిఐటియు జిల్లా నాయకులు మధు, ఎన్ రాములు తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్. సిఐటియు అనుబంధం జిల్లా అధ్యక్షులు. హనుమంత్. జిల్లా కోశాధికారి పుష్ప. జిల్లా నాయకులు. సుగ్రీవుడు. శీను, దాసు, ఎల్లయ్య, రాము శివ అంజనమ్మ, భాగ్యమ్మ, కృష్ణమ్మ రామచంద్రయ్య, వివిధ గ్రామాల గ్రామపంచాయతీ కార్మికులు. పాల్గొన్నారు.

పది పరీక్షలకు 35 పరీక్ష కేంద్రాలు

- పరీక్షలు రాయనున్న 6966 మంది విద్యార్థులు
- జిల్లా పరీక్షల అధికారి గణేష్

నవ తెలంగాణ- వనపర్తి



వనపర్తి జిల్లాలో మొత్తం 6,966 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని, అందుకోసం 35 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా పరీక్షల అధికారి గణేష్ ఆదివారం తెలిపారు. సోమవారం ఉదయం నుంచి పరీక్షలు మొదలుకానున్నాయని చెప్పారు. వనపర్తి లో 8, కొత్తకోటలో 5, పెబ్బేర్ లో 4, ఆత్మకూరులో 3, శ్రీరంగాపూర్, రేవల్లి, మదనాపూర్, చిన్నంబాయి, వీపనగండ్ల లలో ఒక్కొక్క కేంద్రం చొప్పున, జిల్లాలోని తక్కిన మండలాలలో ఒక్కో మండలంలో రెండేసి కేంద్రాల చొప్పున ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఉదయం 8:30 నుంచి విద్యార్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారని, 9 గంటలకు ఓఎంఆర్ షీట్లు ఇస్తారన్నారు. గ్రేస్ పీరియడ్ ఐదు నిమిషాలతో కలిపి 9.35 నిమిషాలకు వరకు విద్యార్థులను పరీక్ష రాసేందుకు లోనికి పరీక్ష రాసేందుకు పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తారని చెప్పారు. ఆ తర్వాత ఎట్టి పరిస్థితిలో పరీక్ష హాల్లోకి అనుమతించబోరని విద్యార్థులు తల్లిదండ్రులు గమనించాలన్నారు. ఇన్ టైంలో కేంద్రాలకు చేరుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాలలో లైట్లు, మరుగుదొడ్లు, ఫ్యాన్లు తదితర అన్ని వసతులు ఏర్పాటు చేశామన్నారు.

బోయలను ఎస్టీ జాబితాలో పునరుద్ధరించాలి

- రాష్ట్ర నామినేటె చైర్మన్ లను బోయలకూ ఇవ్వాలి
- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షునికి వాల్మీకుల వినతి

నవతెలంగాణ - వనపర్తి



"తెలంగాణ రాష్ట్రంలో ఐదు లక్షల పైచిలుకు బోయలున్నారు. వాల్మీకి బోయలు వెనుకబడి ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ సమావేశాల్లో రాష్ట్రానికి సంబంధించిన 16 కార్పొరేషన్ ఫెడరేషన్ ప్రకటించింది. దాంట్లో వాల్మీకి బోయల పేరు లేదు. కాబట్టి వాల్మీకి బోయ ఫెడరేషన్లు ఏర్పాటు చేయించాలి" అని వనపర్తి జిల్లాకు చెందిన వాల్మీకి బోయలు రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లాల చిన్నారెడ్డిని కోరారు. వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో పునరుద్ధరించాలని డిమాండ్తం చేస్తూ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డిని కలిసి ఆదివారం బోయలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి ఉన్నప్పుడు 2009 సంవత్సరంలో వాల్మీకి ఫెడరేషన్ ఏర్పాటు చేశారని, ఈ ఫెడరేషన్ కొనసాగుతుందనుకున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత ఫెడరేషన్ ఎత్తేశారని, మొన్న తీసుకున్న క్యాబినెట్ నిర్ణయంలో వాల్మీకి ఫెడరేషన్ లేకపోవడం చాలా బాధ కలిగించిందన్నారు. వాల్మీకి బోయలను గత ప్రభుత్వంలో కెసిఆర్ బోయలకు ఎస్టీ హెూదా కచ్చితంగా కల్పిస్తామని మమ్ములను నట్టేట ముంచారని గుర్తు చేశారు. అంతేకాక తీవ్ర ద్రోహం కూడా చేసినారని చెప్పారు. వెంటనే కార్పొరేషన్ ఫెడరేషన్ ఏర్పాటు చేసి వాల్మీకి బోయిలను ఎస్టీ జాబితాలో చేర్చాలని డాక్టర్ చిన్నారెడ్డిని కోరారు. ఆయన సానుకూలంగా స్పందించి వాల్మీకి ఫెడరేషన్ గురించి మరి వాల్మీకుల ఎస్టీ జాబితా ఏదైతే ఉందో ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడతానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర వాల్మీకి బోయ సంఘం ఐక్య కార్యాచరణ కమిటీ సభ్యులు ఉమ్మల్ల రాములు, తెలంగాణ వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు వాల్మీకి నాయకులు పాల్గొన్నారు.

మిత్రుడి కూతురి వివాహానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ పెబ్బేరు

మిత్రుడి కూతురి వివాహానికి మిత్ర బృందం ఆర్థిక సాయం అందించారు. పెబ్బేరు మండలం యాపర్ల గ్రామాల్లో ఉండే కురుమూర్తి అనే బాల్య మిత్రుడు అనారోగ్యం కారణంగా అతని కూతురికి పెళ్లి చేయడానికి... బాల్య మిత్రులందరు కలసి 3 లక్షలు రూపాయలు ఆర్థిక సహాయం చేశారు.మిత్ర బృందం అందరు గాంధీ హై స్కూల్ కొల్లాపూర్ లో చదువుకున్నారు...ఇందులో భాగంగా జగదీష్ , ప్రభాకర్ , సురేష్ , వెంకటరమణ రెడ్డి, గాండ్ల శంకర్, డాక్టర్ భీమా నాయక్ మరియు మిగతా మిత్రులు 1987 -10 క్లాస్ బ్యాచ్ గాంధీ హై స్కూల్ వారు ఆర్థిక సహాయం అందిచారు. ఇది తెలుసుకున్న గ్రామ పెద్దలు వారి టెన్త్ క్లాస్ స్నేహితుడు ఇబ్బందుల్లో ఉన్నాడనే విషయాన్ని తెలుసుకొని కూతురు వివాహానికి 3 లక్షలు సహాయం చేయడం ఎంతో గర్వించే విషయమని...1987 గాంధీ హై స్కూల్ చదివిన బ్యాచ్ మిత్ర బృందాన్ని గ్రామస్తులు అభినందించారు.

శ్రీవాణి కి ఎంపవర్ మెర్డ్ ఉమెన్ అవార్డు



నవతెలంగాణ - వనపర్తి

మహిళా శిశు సంక్షేమ శాఖలో కాంట్రాక్టు ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్న డిహెచ్ఈడబ్ల్యూ జెండర్ స్పెషలిస్ట్ శ్రీవాణి కి యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ముందడుగు ఫౌండేషన్ వారు అందిస్తున్న ఎంపవర్ మెర్డ్ ఉమెన్ అవార్డ్స్ - 2024 ను ఆదివారం హైదరాబాదులో అందజేశారు. 2008 సంవత్సరం నుంచి మహిళల, బాలికల, వృద్ధుల సమస్యలపై ఆమె పని చేశారు. అలాగే మహిళా సంఘాల సభ్యురాలిగా ఉంటూ, మహిళా సమస్యలు అవగతం చేసుకుని 2015 పోలీస్ డిపార్టుమెంటు తరుపున ఫ్యామిలీ కౌన్సిలింగ్ మెంబర్ గా ఎన్నో కుటుంబ కలహాలను పరిష్కరించారు. ఆర్డీఎస్, సఖి స్వచ్ఛంధ సంస్థలలో ఎన్నో సామాజిక ,కుటుంబ, ఆర్థిక సమస్యల్లో ఉన్న మహిళకు అన్ని విషయాలలోనూ తన సహాయ సహకారాలు అందిస్తూ కుటుంబం లోనూ, వృత్తిలోనూ తనదైన శైలిలో ముందడుగు వేస్తున్నట్లు ఆమె తెలిపారు. మహిళా శిశు సంక్షేమ శాఖలో కాంట్రాక్ట్ ఉద్యోగిగా విదులు నిర్వహిస్తున్న డిహెచ్ఇ డబ్ల్యూ జెండర్ స్పెషలిస్ట్ శ్రీవాణి సేవలను గుర్తించిన "యుత్ ఫర్ యాంటి కరుప్షన్ "ముందడుగు ఫౌండెశన్ వారు Empowermerd Women Awards-2024 అవార్డ్ ను తనకు అందజేయడం చాలా సంతోషంగా ఉందని ఆమె పేర్కొన్నారు.

వివాహ వేడుకలో ఎమ్మెల్యే హాజరు

ఆత్మకూరు : ఆత్మకూరు మండల పరిధిలోని దేవరపల్లి గ్రామంలో ఆదివారం దేవరపల్లి గ్రామ మాజీ సర్పంచ్ కురుమన్న వివాహానికి మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి హాజరైనారు.ఈ సందర్భంగా పెళ్లంటే నూరేళ్ల పంట సుఖ సంతోషాలతో జీవితం గడపాలని నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో పిసిసి అధికార ప్రతినిధి ,కలుగీతా రాష్ట్ర చైర్మన్ కేశం నాగరాజు గౌడ్, ఆత్మకూరు మండల అధ్యక్షులు ఆర్ పరమేష్, పట్టణ అధ్యక్షులు నల్గొండ శ్రీనివాసులు ,మాజీ అధ్యక్షులు ఎండి రహమతుల్లా ,యువజన కాంగ్రెస్ మక్తల్ నియోజకవర్గం అధ్యక్షులు తులసిరాజు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మొగిలి గంగాధర్‌గౌడ్ ,బీసన్న, గడ్డం శీను,గంగాధర్ ,బషీర్ ,సతీష్, దేవరపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికావద్దు

- ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు సులిగిరి తరుణ్

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్



పరీక్షలు రాసేటప్పుడు విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికావద్దని ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు సులిగిరి తరుణ్ అన్నారు. కొల్లాపూర్ మండల కేంద్రంలో నేటి నుంచి పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థిని, విద్యార్థులకు ఆదివారం ఒక ప్రకటనలో విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఈరోజు మొదటి మెట్టు మాత్రమే ఎక్కుతున్నారు. ఈ మొదటి మెట్టులోనే ఎన్నో వడిదుడుకులను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. చదువుపై మంచి దృష్టి సాధించాన్నారు. అలాగే పరీక్ష కేంద్రంలోకి వచ్చిన తర్వాత ఎలాంటి ఆలోచనలతో లేకుండా ప్రశాంతంగా పరీక్ష కేంద్రంలో కూర్చోవాలని, అప్పుడైతేనే చదివినవన్నీ జ్ఞాపకం వస్తాయన్నారు. అలాగే ఎలాంటి టెన్షన్ లేకుండా ప్రశాంతంగా ఉండడం ద్వారా ఎన్నో కొత్త రకాలైన ఆలోచనలతో పరీక్ష రాసేందుకు ప్రయత్నం చేస్తారన్నారు. విద్యార్థులు వేసే ఈ మొదటి అడుగే రేపటి మీ భవిష్యత్తుకు మంచి మార్గం చూపే విధంగా మీరు ఎదుగుతారని వారు తెలిపారు. పరీక్షలన్నీ సక్రమంగా రాసి మీ పాఠశాలకు, ఉపాధ్యాయులకు మీ తల్లిదండ్రులకు, మండలానికి, జిల్లాకు మంచి పేరు తీసుకొచ్చి సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. అలాగే విద్యార్థులకు పరీక్ష కేంద్రంలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని పరీక్ష నిర్వాహకులను కోరారు.

గుండాలలో కొనసాగుతున్న అన్నదానం



నవతెలంగాణ- వెల్దండ

వెల్దండ మండల పరిధిలోని గుండాల అంబా రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా జియాగూడ యాదవ సంఘం అధ్యక్షులు జక్కుల జంగయ్య యాదవ్, మండలి మహేష్ యాదవ్‌ల ఆధ్వర్యంలో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం ఆదివారం సైతం కొనసాగింది. శివ రాత్రి పండగ నుండి ప్రారంభమైన అన్నదాన కార్యక్రమం బ్రహ్మోత్సవాలు ముగిసే వరకు కొనసాగిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాకులు ఏన్నం సింహారెడ్డి, మండలు శ్రీను, మల్లేష్ యాదవ్, నరేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులపై దాడులు అప్రజాస్వామికం..!

- టీఎస్ యూటీఎఫ్

నవతెలంగాణ- కందనూలు

విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగులపై దాడులు చేయడం అప్రజాస్వామికమని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్.కృష్ణ, డాక్టర్ యం.శ్రీధర్ శర్మ ఆదివారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. కోడేరు మండల ఎంపీవో శ్రావణ్ కుమార్‌పై ఎంపీపీ దాడి చేసిన ఘటన సరైనది కాదన్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా సంఘటనకు కారకులైన వారిపై తగు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఉద్యోగుల పరంగా ఏమైనా పొరపాట్లు జరిగితే వాటిని పై అధికారుల దృష్టికి తీసుకుపోయి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలన్నా రు. కానీ దాడులు చేయడం శోచనీయమన్నారు. కోడేరు ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని కలెక్టర్‌కి కూడా విన్నవిస్తామని తెలిపారు. ప్రకటన విడుదల చేసిన వారిలో రాష్ట్ర ఆడిట్ సభ్యులు కె.శంకర్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎ.చిన్నయ్య, జిల్లా ఉపాధ్యక్షురాలు ఎం.రమాదేవి, జిల్లా కోశాధికారి జె.బాల్‌రాజు, జిల్లా కార్యదర్శులు పాల్గొన్నారు.

ఎంపీపీ రాధను వెంటనే అరెస్టు చేయాలి

- ఎంపీఓ రాష్ట్ర సంఘం నాయకులు ఎం.నారాయణ

నవతెలంగాణ - ఉప్పునుంతల

కోడేరు మండలంలో శనివారం ఎంపీఓ శ్రావణ్ కుమార్‌పై చెప్పుతో కొట్టి నానా దుర్భాశలాడిన ఎంపీపీ కొండె రాధను అరెస్టు చేయాలని ఎంపీఓ రాష్ట్ర సంఘం నాయకులు ఎం.నారాయణ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. విధులలో ఉన్న ప్రభుత్వ అధికారిపై దాడి చేసి విధులకు ఆటంకం కలిగించిన సదరు కోడేరు ఎంపీపీ రాధను వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రేపు జిల్లా కలెక్టర్, ఎస్పీని కలిసి ఫిర్యాదు చేస్తామని వారు తెలిపారు. అలాగే రాత్రి గజిటెడ్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో ఎంపీపీ రాధను అరెస్టు చేసే దాకా రాష్ట్ర వ్యాప్తంగా నల్ల బ్యాడ్జీలు, ధరించి నిరసనలు, దశలవారీగా ఆందోళనలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కే.వెంకటయ్య, చంద్రశేఖర్, వెంకటేశు, డి.నరసింహులు, డి.వెంకటేశు, కర్ణ, తదితరులు పాల్గొన్నారు.

నిరంజన్‌రెడ్డికి యువ ఇంజనీయర్ కృతజ్ఞత




నవతెలంగాణ-వనపర్తి

వనపర్తి జిల్లా పరిధిలోని శ్రీరంగపూర్ మండలం జానంపేట గ్రామానికి చెందిన పేద దళిత కుటుంబానికి చెందిన ఈరపాగ నాగరాజు, నాగమ్మల ఏకైక కుమారుడు నాగేశ్వరరావు తన తండ్రి పేరు మీద ఉన్న ఏకర సాగుభూమి వారికి జీవనాధారం. ఏకరా పొలంలో 5గుంటల భూమి సర్వే నం.39/A/1. గ్రామానికి చెందిన రాఘవ రెడ్డి పేరు మీద ఉన్నది. భూమిని మార్చుకోవడానికి అధికారుల చుట్టూ నాయకుల చుట్టూ తిరిగిన ఫలితం లేకుండా పోయింది. చివరకు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డికి కలిసి తమ దీనస్థితి వివరించగా స్పందించిన నిరంజన్ రెడ్డి తన సొంత డబ్బు 70 వేలు ఇచ్చి అట్టి 5 గుంటల భూమి ఖరీదు చేసి దళిత కుటుంబానికి అందించారు. ఆ భూమి ధరణిలో తమ పేరిట చేసుకున్న యువకుడు నాగేశ్వర రావు తన తండ్రితో కలసివచ్చి నిరంజన్ రెడ్డికి పాదాభివందనం చేసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నాగేశ్వర రావు మాట్లాడుతూ సొంత అన్నతమ్ములు కూడా సహాయం చేయని ఈ రోజులలో మమ్మల్ని ఆదుకొన్న నిరంజన్ రెడ్డికి జీవితాంతం ఋణపడి ఉంటామన్నారు. నిరంజన్ రెడ్డితో పాటు జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, సూర్యవంశం గిరి, జోహేబ్, చిట్యాల రాము, మండ్ల కురుమూర్తి ఉన్నారు.

పగిలిన మిషన్ భగీరథ పైప్‌లైన్

- పట్టించుకోని మిషన్ భగీరథ అధికారులు

నవతెలంగాణ- కోడేరు



మండల పరిధిలోని రాజాపూర్ గ్రామానికి చెందిన ఎస్సీ కాలనీకి మూడు రోజులుగా మిషన్ భగీరథ నీరు రావడం లేదంటూ కాలనీవాసులు తెలిపారు. ఎండాకాలం దృష్ట్యా మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో త్రాగడానికి నీటి ఎద్దడి తలెత్తిందని కాలనీవాసులు ఆగ్రహం వక్తం చేస్తున్నారు. మిషన్ భగీరథ అధికారులకు సమాచారం అందజేసినప్పటికీ కూడా పట్టించుకోవడం లేదంటూ వారు వాపోయారు. ఎండాకాలం దృష్ట్యా మిషన్ భగీరథ పైప్‌లైన్ పనులు రిపేర్ మరమ్మతులను సకాలంలో పూర్తిచేసి వెంటనే ఎస్సీ కాలనీకి మిషన్ భగీరథ నీరు అందే విధంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

బెల్ట్ షాప్ పై దాడి

నవతెలంగాణ-బిజినేపల్లి



మండలంలోని పాలెంలో రూల్స్‌కు విరుద్ధంగా బెల్టు షాపును నడపడమే కాకుండా ఇండ్ల మధ్యలో మద్యం బాబులకు సిటింగులు ఏర్పాటు చేశారు. ఈ విషయంపై బిజినపల్లి పోలీసులకు పక్కా సమాచారం రావడంతో ఎస్సై నాగశేఖర్ రెడ్డి తన సిబ్బందితో కలిసి ఆదివారం ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. రూల్స్‌కు విరుద్ధంగా పాలెంలో కటిక శేఖర్ అనే వ్యక్తి బెల్టు దుకాణం ఏర్పాటు చేసి మందుబాబులకు ఇండ్ల మధ్యలో సిటింగ్ నిర్వహిస్తున్నట్లు పోలీసుల తనిఖీలు వెల్లడైంది. ఎన్నికల కోడ్ రావడంతో ఎస్సై నాగశేఖర్ రెడ్డి బెల్టు దుకాణంతోపాటు ఇండ్ల మధ్యలో నిర్వహిస్తున్న కటిక శేఖర్‌పై కేసు నమోదు చేయడంతో పాటు రూ.10వేలు విలువ చేసే మద్యం బాటిలను స్వాధీనం చేసుకున్నారు. మండలంలోని అనేక గ్రామాలలో బెల్ట్ షాపులు నిర్వహించి యువతను మద్యం మత్తులో బానిసలుగా తయారవుతున్నారని, మద్యం మత్తులో గొడవలకు, అల్లర్లకు, హత్యలకు దారితీస్తున్నారని, యువత మద్యానికి దూరంగా ఉండాలని ఆయన సూచించారు. మండలంలో ఎక్కడైనా ఎవరైనా చట్ట వ్యతిరేక పనులు నిర్వహిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్సై కోరారు.

సీసీ రోడ్ల నిర్మాణంపై పర్యవేక్షణ కరువు..!

- క్యూరింగ్ చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్న కాంట్రాక్టర్లు..?

నవ తెలంగాణ-అచ్చంపేట

గ్రామాలలో అంతర్గత మట్టి రోడ్లను సీసీ రోడ్లుగా నిర్మాణం చేస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో కాంట్రాక్టర్లు ఇస్టానుసారంగా సీసీ రోడ్లు నిర్మిస్తున్నారని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. కొన్ని గ్రామాలలో సీసీ రోడ్లు వేసి క్యూరింగ్ చేయడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. దీంతో పది కాలాలపాటు ఉండాల్సిన సీసీ రోడ్లు ముచ్చటగానే ఉంటాయని చర్చించుకుంటున్నారు. (ఎన్ఆర్ ఈజీఎస్) ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా సీసీ రోడ్లు వేస్తున్నారు. అచ్చంపేట నియోజకవర్గంలోని పదర, అమ్రాబాద్, అచ్చంపేట, వంగూరు, ఉప్పునుంతల, లింగాల, బల్మూరు మండలలోని వివిధ గ్రామపంచాయతీలలో రూ.15కోట్ల 30లక్షలతో గ్రామాలలో ఉండే అంతర్గతరులను సీసీ రోడ్డుగా మారుస్తున్నారు. సర్పంచుల పదవీకాలం ముగిసిపోయింది. గ్రామపంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండడం లేదని విమర్శలు, ఆరోపణలు వినిపిస్తున్నాయి. రూ.15కోట్ల 30లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్లపై అధికారులు నిర్లక్ష్యం విడాలని ప్రజలు కోరుతున్నారు. చాలా గ్రామాలలో సీసీ రోడ్లు నిర్మాణం చేసి క్యూరింగ్(వాటర్) పోయడం లేదని ప్రజలు తెలుపుతున్నారు.





అచ్చంపేట మండల పరిధిలోని లింగోటం, లింగోటం తండాలలో నిర్మించిన సీసీ రోడ్లకు (క్యూరింగ్) వాటర్ సక్రమంగా పట్టడం లేదు.

ముందే ఎండాకాలం కావడంతో క్యూరింగ్ సక్రమంగా చేయకపోవ డం వల్ల బీటలు వచ్చి, సీసీ రోడ్డుకు పగుళ్ల వచ్చే అవకాశం ఉంటుంది. ఇప్పటికైనా సంబంధించిన అధికారులు స్పందించి సీసీ రోడ్ల నిర్మాణాలపై పర్యవేక్షణ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

మతోన్మాద బీజేపీని చిత్తుగా ఓడించాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ
- కుల మతాల మధ్య చిచ్చుపెట్టి ఓట్లు రాబట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు

నవతెలంగాణ -కల్వకుర్తి



మతోన్మాద, అవినీతి బిజెపి ప్రభుత్వం రాబోయే పార్లమెంటు ఎన్నికలలో చిత్తుగా ఓడించాల్సిన అవసరం ఎంతైనా ఉందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కులాలు, మతాల మధ్య చిచ్చు పెట్టి ఓట్లు రాబట్టుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కల్వకుర్తి పట్టణంలోని టీఎస్ యుటిఎఫ్ భవన్ లో ఆదివారం జరిగిన సిపిఎం జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ప్రతి రాష్ట్రంలో ఏదో ఒక రూపంలో అలజడి సృష్టించి ప్రజల మధ్య అశాంతి కలిగిస్తూ లబ్ధి పొందే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. 10 ఏళ్ల నరేంద్ర మోడీ పాలనలో పేద మధ్యతరగతి ప్రజలకు ఒరిగింది ఏమీలేదని అన్నారు. స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి ఏ ప్రభుత్వం కూడా మనం తినే ఆహారంపై టాక్స్ విధించలేదని, నరేంద్ర మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత చిన్నపిల్లలు తాగే పాలు బ్రెడ్ లాంటి వస్తువుల పైన సైతం జీఎస్టి విధించి ప్రజల నడ్డి విరిచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలు మొత్తం కార్పొరేట్ శక్తులకు దార దత్తం చేస్తే ప్రజాధనాన్ని దోచి పెట్టాడని మండిపడ్డారు. నరేంద్ర మోడీకి ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని అన్నారు. ఎన్నికల సమయంలో వంట గ్యాస్ సిలిండర్, పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించినంతమాత్రాన ప్రజలు ఆయనకు ఓటు లేస్తారు అనుకుంటే పొరపాటేనని అన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వానికి ఈ ఎన్నికలలో గుణపాఠం తప్పదని అన్నారు. ఎన్నికల బాండ్ల పేరుతో బిజెపి అవినీతి అక్రమాలకు పాల్పడిందని అన్నారు. ఈ విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను సైతం కేంద్ర ప్రభుత్వం తుంగలో తొక్కిందని మండిపడ్డారు. ప్రజా కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు, ఆర్ శ్రీనివాసులు, ఆంజనేయులు, జిల్లా కమిటీ సభ్యులు ఏపీ మల్లయ్య, బాల్ రెడ్డి, బాలస్వామి నరసింహ ఈశ్వర్, శంకర్, మల్లేష్, దశరథం, అశోక్, శివ వర్మ తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

- రాష్ట్ర ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-తెలకపల్లి

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు ఎండీ.సైదులు అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ గత ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులను నమ్మించి మోసం చేశారన్నారు. కార్మికులు గత ప్రభుత్వానికి బుద్ధి చెప్పారన్నారు. నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం ఏర్పడిన వందరోజుల వ్యవధిలో గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని వేతనాలు పెంచుతామని వారి మేనిఫెస్టోలో తెలియజేసి వంద రోజులు అవుతున్న గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ కార్మికులకు ఏడు, ఎనిమిది నెలలుగా వేతనాలే లేకుండా పోయాయని కార్మికుల కుటుంబాలు వేతనాలు లేని కారణంగా పస్తులు ఉండే పరిస్థితి వచ్చిందని, ఒంటి డొక్కుతో కార్మికులు పనిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ పంచాయతీ సెక్రెటరీలను స్పెషల్ ఆఫీసర్లను వేతనాలని అడుగుతుండగా అధికారులు డిజిటల్ కీలు ఇంకా రాలేదని చెక్ పవర్ సాంక్షన్ కాలేదంటున్నారు. కావున కార్మికుల కష్టాలు కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలియచేయడం కోసం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు ఆయన తెలిపారు. ఈ నెల 21న గ్రామ పంచాయతీ కార్మికులు అధిక సంఖ్యలో కమిషనర్ కార్యాలయం చేరుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గోపాస్ లక్ష్మణ్, ఏం.విజయ్ గౌడ్ గ్రామ పంచాయతీ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తుమ్మ మహేష్, మండల ప్రధాన కార్యదర్శి లింగస్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ బాలరాజు, గాలయ్య, సాయమ్మ, తదితరులు పాల్గొన్నారు.





నూతన కార్యవర్గం ఎన్నిక

నవ తెలంగాణ-కందనూలు

తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ నాగర్‌కర్నూల్ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఆదివారం జిల్లా కేంద్రంలోని హిమాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షునిగా వల్లభనేని శ్రీనివాస్ గౌడ్, జనరల్ సెక్రెటరీగా వైహలరాజు, ట్రెజరర్‌గా ఈ.వెంకటేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తస్మా రాష్ట్ర అధ్యక్షులు సాదుల మధుసూదన్ తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు వల్లభనేని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రాబోయే కాలంలో వచ్చే నూతన విద్యా విధానం అమలు కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాలలు కూడా భాగస్వామ్యం ఉండేలా ప్రభుత్వాన్ని మెప్పిస్తామని ఆర్‌టీఈ ద్వారా 25శాతం విద్యను ఉచితంగా అందించడంలో ప్రభుత్వంతో సమాలోచన జరపడానికి ప్రయత్నిస్తామన్నారు. తెలంగాణ పాఠశాల విద్యలో 55శాతం విద్యనందిస్తున్న ప్రైవేట్ పాఠశాల మనుగడ కోసం పోరాడుతామన్నారు. కార్పొరేట్ పాఠశాలను తరిమివేసి బడ్జెట్ పాఠశాలల అభ్యున్నతికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎలక్షన్ రిటర్నింగ్ ఆఫీసర్‌గా మహబూబ్‌నగర్ తస్మా అధ్యక్షులు బి.లక్ష్మణ్, జిల్లాలోని ప్రైవేట్ యాజమాన్యాలు పాల్గొన్నారు.

మహిళా గౌడ సంఘం అధ్యక్షురాలుకి సన్మానం



నవ తెలంగాణ- కందనూలు

ఇటీవల నూతనంగా ఎంపికైన జిల్లా జై గౌడ ఉద్యమం సంఘం మహిళా అధ్యక్షురాలుగా ఎంపికైన సోమ ప్రగతి గౌడ్‌ను ఆదివారం జిల్లా గౌడ సంఘ కార్యాలయ ఆవరణలో నాగర్‌కర్నూల్ మున్సిపల్ చైర్మన్ ఎస్.కల్పనా భాస్కర్ గౌడ్ ఘనంగా సన్మానించారు. అనంతరం మహిళా సంఘ సభ్యులచే ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి గౌడ మహిళ ఉద్యమ స్పూర్తితో సమాజంలో ముందుకు వెళ్లాలని కోరారు. మహిళా అధ్యక్షురాలుగా ఎంపికై, సామాజిక సేవ గౌడ సంఘానికి విశేష కీర్తి ప్రతిష్టలు వచ్చే విధంగా సర్వాయి పాపన్న గౌడ్‌ను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం కులస్తులు జ్యోతి గౌడ్, నిర్మల, యశోద, శిరీష, దివ్యా, శోభ, మంజుష, స్వప్న, చంద్రకళ, వెనమ్మ, జయప్రద, సువర్ణ పాల్గొన్నారు.

ప్రేమ పేరుతో అమ్మాయిలను వేధిస్తే కఠిన చర్యలు

- షీ-టీమ్ అధికారి వెంకటయ్య

నవ తెలంగాణ- కందనూలు



నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సార్వత్రిక అధ్యయన కేంద్రంలో అడిషనల్ ఎస్పీ రామేశ్వర్ ఆదేశాల మేరకు షీ-టీమ్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించినట్లు షీ-టీమ్ అధికారి వెంకటయ్య తెలిపారు. నెల్లికొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆదివారం తరగతులకు హాజరైన అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ విద్యార్థులకు షీ-టీమ్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో సోషల్ మీడియా ప్రభావం వల్ల టెక్నాలజీ పెరిగిపోవడం వల్ల అమ్మాయిలపై దాడులు పెరిగిపోతున్నాయన్నారు. దీనిని ధైర్యంగా ఎదుర్కోవాలని విద్యార్థులకు సూచించారు. సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలన్నారు. అమ్మాయిలను ఎవరైనా బ్లాక్ మెయిల్ చేస్తే ఎటువంటి భయాందోళనకు గురికాకుండా వెంటనే షీ-టీమ్ నెంబర్ 8712657676కు లేదా 100కు సమాచారం అందించాలన్నారు. సమాచారం ఇచ్చిన వారు పేరు బయటకు రాకుండానే మూడో కంటికి తెలియకుండా వారి సమస్యను పరిష్కరిస్తామన్నారు. అదే విధంగా సమాజంలో ఎవరైనా మహిళలను ఆకతాయిలు వేధింపులకు గురి చేస్తున్నా ప్రేమ పేరుతో వేధిస్తున్న షీ-టీమ్‌కు సమాచారం అందించాలన్నారు. ఆడ పిల్లలకు అండగా ప్రతిరోజు 24గంటల పాటు షీ-టీమ్ అందుబాటులో ఉంటుందని గుర్తు చేశారు. ఎటువంటి పరిస్థితులలోనూ అమ్మాయిలను వేధిస్తున్న వారిపై పోలీసు శాఖ ఉపేక్షించేది లేదని ఆకతాయిలపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ అధ్యాపకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

- సీపీఐ(ఎం) జిల్లా నాయకులు అంజిలయ్య గౌడ్



నారాయణపేటటౌన్ : పది పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు అంజిలయ్యగౌడ్ సూచించారు. ఆదివారం సీపీఐ (ఎం) గ్రామశాఖ అధ్వర్యంలో నారాయణపేట జిల్లాదామరగిద్ద మండలంలోనిదేశాయిపల్లి గ్రామంలో పదో తం`గతి పరీక్షలు రాసే విధ్యార్థులకు ప్యాడ్‌లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలలో మంచి ఫలి తాలు సాధించాలని సూచించారు. భవిష్యత్‌లో ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని , లక్ష్య సాధన దిశగా అడుగులు వేయాలని ఆకాంక్షించారు. గ్రామ విద్యార్థులు ఉన్నత ఫలితాలు సాధించి గ్రామ ప్రతిష్టను జిల్లా, రాష్ట్ర స్థాయిలో నిలుపాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంజప్ప, భాస్కర్ రెడ్డి, రాములు, హన్మంతు, గోవిందు, నవీన్ విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం



ఉట్కూర్ : ఎస్ఆర్ ఈజీఎస్ నిధులతో మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఆదివారం సీసీరోడ్ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో ఆర్ నరసింహ, టీ. హను మంతు, నక్క రామాం జనే యులు , కుమ్మరి కేశవు లుతో పాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక మాధ్యమాల్లో..

అనుచిత పోస్టులు చేయరాదు : ఎస్పీ



నారాయణపేటటౌన్ : పార్లమెంట్ లోక్ సభ ఎన్నికల సందర్భంగా నారాయణపేట జిల్లా పరిధిలో సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు, రెచ్చగొట్టే వ్యాఖ్యాలు, దుష్ప్రచారం ఇతరుల మనో భావాలు దెబ్బతీసే విధమైన పోస్టులు పెట్టేవారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదివారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. రాజకీయంగా, కుల, మత, ప్రాంతీ యంగాను ప్రజల శాంతి, భద్ర తలకు విఘాతం కలిగించేవిగా ఉన్న వాటిని సామాజిక మాధ్యమాలలో షేర్ చేసిన చట్టప్రకారం తీవ్రమైన చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. సామాజిక మాధ్యమాలైన ఫేస్బుక్, ట్విట్టర్, ఇంస్టాగ్రామ్, వాట్సప్ గ్రూపులలో ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా ఒక వర్గానికి కించపరిచే విధంగా పోస్టులు చేసిన, వాటిని ఇతరులకు ఫార్వర్డ్ చేసిన ఆ గ్రూపు అడ్మిన్ నీ బాధ్యుడిగా చేస్తూ, ఫార్వర్డ్ చేసిన వారిపైన కేసులు నమోదు చేయనున్నట్లు తెలిపారు. సామాజిక మధ్యమాలను మంచి పనులకు వినియోగించాలే తప్పా వేరే రకంగా వినియోగించే వాళ్లపైన ప్రత్యేకంగ నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో ఈ తరహా కార్యకలాపాలకు పాల్పడే వారిని అనుక్షణం పోలీసులు గమనిస్తూ ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ తరహా నేరలకు పాల్పడే వారిని వెంటనే పట్టుకొని అట్టి వారిపై కేసులు నమోదు చేయాలని సూచించారు. పోలీసులు నిరంతరం 24/7 పరిశీలిస్తుంటారని తెలిపారు. సోషల్ మీడియాలో ఎవరైనా పోస్టులు చేసిన, ఫార్వర్డ్ చేసిన జాగ్రత్తగా గమనించాలని సూచించారు.

పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్

- తహసీల్దార్ మల్లారెడ్డి, ఎస్ఐ కుర్మయ్య



నర్వ : నేటినుంచి 1 ఏప్రిల్ వరకు పదో తరగతి వార్షిక పరీక్షలు జరుగుతుండడంతో పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని తహసీల్దార్ మల్లారెడ్డి, ఎస్సై కుర్మయ్య తెలిపారు. ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:45 వరకు పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని పేర్కొన్నారు. మండలంలో మూడు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్నీ పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలుతో పాటు పోలీసు బందోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల సమీపంలోని అన్నీ జిరాక్స్ సెంటర్లు, ఇంటర్‌నెట్ సెంటర్లు మూసిఉంచాలన్నారు. పరీక్ష కేంద్రం ఆవరణంలో 144సెక్షన్ అమలు చేస్తున్నందున 100మీటర్ల లోపు ఇతరులు ఎవరూ ఉండరాదని హెచ్చ రించారు. నలుగురు కంటే ఎక్కువ మంది గుమికూడదని, పరీక్ష సమయంలో ఎవరైనా అనవసర చర్యలకు ఎవరైనా పాల్పడితే కఠిన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం


- గొంగళ్ల రంజిత్ కుమార్



ధరూర్ : ప్రజా సంక్షేమమే ధ్యేయం అని గొంగళ్ల రంజిత్ కుమార్ అన్నారు. ఆదివారం గద్వాల నియోజకవర్గంలో ఆత్మగౌరవ పాదయాత్ర చేసి ఏడాది పూర్తయిన సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా రంజిత్ కుమార్ మాట్లాడుతూ పాదయాత్రకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్య వాదాలు తెలిపారు. మార్చి 17, 2023న గట్టు మండలం బోయలగూడెంలో రిటైర్డ్ ఐఏఎస్ అకునూరి మురళి, డాక్టర్ సంఘం రెడ్డి పృథ్విరాజ్ యాదవ్ ప్రారంభం చేయగా ఏప్రిల్ 6 వరకు 21 రోజులపాటు 114 గ్రామాల మీదుగా 400 కిలోమీటర్లకు పైగా పాదయాత్ర చేసినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో నడిగడ్డ హక్కుల పోరాట సమితి ద్వారా ప్రజల సంక్షేమమే లక్ష్యంగా విద్య, వైద్యం అభివృద్ధే ధ్యేయంగా ప్రశ్నించే గొంతుకగా నిలబడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ బుచ్చిబాబు, కార్యదర్శి లవన్న, నడిగడ్డ హక్కుల పోరాట సమితి మల్దకల్ మండల అధ్యక్షుడు విష్ణు, గట్టు మండల అధ్యక్షుడు బలరాం నాయుడు నాయకులు శ్రీనివాస్ యాదవ్, రాజు, ప్రేమ్ రాజ్, రంగస్వామి, మీసాల కిష్టన్న కార్తీక్, లక్ష్మన్న, అశన్న ఆంజనే యులు, మల్దకల్, అమరేష్, బంగి పరుష, సర్వేశ్, బారస ఆంజనేయులు, పూజారి ఆంజనేయులు, దొడ్డన్న, అంజి, తదితరులు పాల్గొన్నారు.

నేటినుంచి 'పది' పరీక్షలు

గట్టు : నేటినుంచి పదో తరగతి పరీక్షలు నిర్వహిస్తుండటంతో మండలంలో మొత్తం మూడు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు . మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలోని 125 మంది విద్యార్థులు, మాచర్ల జిల్లా పరిషత్ పాఠశాలలో 118 మంది విద్యార్థులు , గట్టు సంక్షేమ గురుకుల పాఠశాలలో 210 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు ఎంఈఓ కొండారెడ్డి తెలిపారు. చీఫ్ సూపరింటెండెంట్‌గా మాచర్ల సుబ్బారెడ్డిగా తిమ్మారెడ్డి , గట్టు జిల్లా పరిషత్ పాఠశాల రాజేశ్వర్ రెడ్డి గురుకుల పాఠశాల శశి మల్ రెడ్డి సూపరింటెండెంట్‌గా నియమించినట్లు తెలిపారు.



'పది' పరీక్షలకు సర్వం సిద్ధం

- నేటినుంచి పది పరీక్షలు
- మండలంలో 3 కేంద్రాల ఏర్పాటు
- పరీక్షలకు హాజరుకానున్న 506 మంది విద్యార్థులు



నర్వ : నేటినుంచి ప్రారంభంకానున్న పది పరీక్షలకు విద్యాశాఖ అధికారులు సర్వం సిద్ధం చేశారు. పదో తరగతిలో ఉత్తీర్ణత శాతం పెంచాలని విద్యాశాఖ అధికారుల సూచనల మేరకు అన్ని ప్రభుత్వ బడులలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహించారు. ప్రత్యేక తరగతుల నిర్వహణతో పదో తరగతి విద్యార్థులలో నెలకొన్న భయాందోళనలు తొలగించేందుకు చర్యలు తీసుకున్నారు. ప్రభుత్వ బడులు అంటేనే చులకనగా భావించకుండా ఉత్తమ ఫలితాలను రాబట్టేందుకు విద్యాశాఖ సూచనల మేరకు.. మండలంలోని ఆరు జిల్లా పరిషత్ పాఠశాలలతో పాటు కేజీబీవీలో ప్రతిరోజు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించారు.

మూడు నెలలుగా ప్రత్యేక తరగతులు

విద్యాశాఖ అధికారుల సూచనల మేరకు.. మూడు నెలల నుంచి అన్ని జిల్లాపరిషత్ పాఠశాలలలో పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించారు. గతంలో ఫలితాలు తగ్గడంతో ఈ సారి ఎలాగైనా అధిక ఫలితాలను రాబట్టాలనే లక్ష్యంతో ప్రత్యేక తరగతులను ప్రారంభించి సిలబస్‌ను పూర్తిచేశారు.విద్యార్థులకు రోజు ఒకొక్క సబ్జెక్టుపై ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ వారం లోపు వాటిపై పరీక్షలు నిర్వహించి విద్యార్థుల ప్రతిభను పరీక్షించారు.

పరీక్షలకు హాజరుకానున్న 506 మంది విద్యార్థులు

నర్వ మండలంలోని ఆరు పాఠశాలలతో పాటు జిల్లా పరిషత్ మంథన్ గోడ్ మక్తల్, కన్మనూర్ మరికల్ మండలాల విద్యార్థులు కలిపి మొత్తం 506 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరుకానున్నారు. నర్వ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 209 మంది, కేజీబీవీ లో 170 మంది, పెద్ద కడుమూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 127 మంది విద్యార్థులు కలిసి మొత్తం మూడు పరీక్ష కేంద్రాలలో 506 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు.

నిఘా నేత్రాల మధ్య పరీక్షల నిర్వహణ

ఎలాంటి అవకతవకలకు తావులేకుండా పదో తరగతి పరీక్షలను నిఘా నేత్రాల మధ్య నిర్వహించనున్నారు. ఇదివరకే పరీక్షా కేంద్రాలలో నిఘా నేత్రాలు ఏర్పాటు చేసి వాటి పనితీరును అధికారులు పరీక్షించి అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. ఎక్కడ కూడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిఘా నేత్రాలను ఏర్పాట్లు చేశారు. విద్యార్థులు నిఘా నేత్రాల ఏర్పాట్లను దృష్టిలో ఉంచుకొని మాస్ కాపీయింగ్‌కు పాల్పడకుండా పరీక్షలు రాయాలని ఈ సందర్భంగా ఉపాధ్యాయులు సూచించారు.

పరీక్షలకు అన్నీ ఏర్పాట్లు పూర్తి ..

పదో తరగతి పరీక్షల నిర్వాహణకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశాం. పరీక్ష కేంద్రంలో సరిపడా ఫర్నిచర్‌తో పాటు, కరెంటు తదితర వాటిని ఏర్పాటు చేశాం. విద్యార్థులకు తాగు నీరు, మరుగు దొడ్లు, మూత్రశాలల ఏర్పాట్లు చేశాం. విద్యార్థులు నిర్భయంగా పరీక్షలు రాసి ఎలాంటి కాపీయింగ్‌కు పాల్పడకుండా పరీక్షలు రాయాలి.

- కే.వెంకటయ్య, ఇన్‌చార్జి ఎంఈఓ.

ఫ్రిడ్జ్ నీరు వద్దు.. మట్టికుండ నీరు ముద్దు



నారాయణపేటటౌన్ : వేసవికాలం వచ్చిందంటే పేదోడి ఫ్రిడ్జ్‌గా పేరొందింది మట్టి కుండ. మట్టి కుండలో నీరు తాగితే ఎంతో మేలని పూర్వికుల మాట. నాడు పేదలైన.. ధనవంతులైన సరే మట్టి కుండలో నీరు తాగితే దాని రుచే వేరు అని చెబుతున్నారు. మట్టి కుండలో నీరు తాటితే రుచికి రుచి ఆరోగ్యానికి ఆరోగ్యంగా ఉండే అవకాశం ఉంది. కానీ కాల క్రమంలో మారుతున్న పరిస్థితుల కారణంగా ఫ్రిడ్జీ అందరి ఇళ్లలోకి వచ్చింది. ఫ్రిడ్జ్ నీరు తాగడానికి సంతోషంగా తాగుతున్నా.. అది ఎన్నో రకాలుగా ఆరోగ్యానికి హాని కలిగిస్తు ందనడంలో అతిశయోక్తిలేదు. ప్రస్తుతం మట్టి కుండలో నీరు తాగడం నాముషీగా భావిస్తున్నారు. వేసవికాలంలో ధనికా .. పేద అనే తేడా లేకుండా మట్టి కుండలో నీరు తాగడం ఆరోగ్యంగా ఉంటు ందని పెద్దలు పేర్కొంటున్నారు. నాటి గుర్తులుగా నేడు వేసవి కాలంలో అక్కడక్కడ చలివేంద్రాల రూపంలో దాతలు మట్టికుండలో నీరు ప్రజలకు అందిస్తున్నారు. మట్టి కుండల నీరు తాగడం వల్ల రెండు విధాలుగా లాభాలు ఉన్నాయి. ఒకటి మన ఆరోగ్యం కాపాడుకోవడం, రెండవది చేతి వృత్తి దారులకు జీవనోపాధి. కుమ్మరులు వేసవిలో తమ చేతి వృత్తిని చేసుకొని కొంత డబ్బును సంపాదిస్తున్నామని పేర్కొంటున్నారు.ప్రస్తుత పరిస్థితులు మట్టి కుండలో నీరు తాగడానికి ప్రజలు సంకో చిస్తున్నారని, తమకు జీవనోపాధి ఈ చేతి వృత్తితోనే కుటుంబ పోషణ జరుగుతుందని, కుండలు చేసి విక్రించగా వచ్చిన డబ్బులతో జీవనం సాగిస్తున్నామని అంటున్నారు. రోజుకు 300 నుంచి 500 వరకు రూపాయలు గిట్టుబాటు అవుతుందని, ఒక్కొక్కసారి అది కూడా లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఇకనైనా కుమ్మరులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని కోరుతున్నారు. కుమ్మరులకు కుండలు విక్రయించడానికి మార్కెట్‌ను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ప్రస్తుతం రోడ్లపైనే కుమ్మరులు కుండలను విక్రయిస్తున్నారు. నారాయణపేట పట్టణంలో రైతు బజార్, ఇంటగ్రేటెడ్ మార్కెట్, ఫిష్ మార్కెట్ ఇలాంటివి ఎన్నో చేతి వృత్తిదారులకు మార్కెట్లో ప్రభుత్వం విక్రయించడానికి మార్కెట్లను ఏర్పాటు చేసినట్లుగా కుమ్మరులకు మట్టి కుండలు విక్రయించడానికి మార్కెట్‌ను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.





నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

- ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి
- ఎమ్మెల్యేకు ఘన సన్మానం

మక్తల్ : నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం అని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. ఆదివారం కాంగ్రెస్ ప్రభుత్వం వంద రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా మక్తల్ నియోజక వర్గం శాసనసభ్యులు వాకిటి శ్రీహరిని మక్తల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏ రవికుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మక్తల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి, సంక్షేమ పథంలో నడిపించడం జరిగిందన్నారు. రూ.11 కోట్ల వ్యయంతో మక్తల్ నియోజకవర్గంలో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం, ముంపు గ్రామాలకు నిధులు తీసుకురావడంలో తన పాత్ర ఎనలేనిది సంఘం బండ గ్రామ నిర్వాసితులకు12 కోట్ల నిధులు వారి అకౌంట్లో జమ చేయడంలో ప్రధాన పాత్ర పోషించినట్లు పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న ఉజ్జల్లి గ్రామ భూ నిర్వశితులకు13 కోట్ల, కొత్త గార్లపల్లి భూ నిర్వాసితులకు రూ. కోటి 19 లక్షల బకాయిలు త్వరలో వారి అకౌంట్లో పడేటట్లు అధికారులతో మాట్లాడి సమస్యను కొలిక్కి తీసుకోవడంలో తన వంతు పాత్ర పోషించినట్లు పేర్కొన్నారు. ఆర్ఆర్ సెంటర్ గ్రామాలైన అనుగొండ, అంకెన్ పల్లి, గడ్డంపల్లి, భూత్పూర్, దాదనపల్లి గ్రామ నిర్వాసితులకు వారికి రావలసిన బెనిఫిట్స్ వెంటనే వచ్చేటట్టుగా ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తో మాట్లాడినట్లు తెలిపారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేసే క్రమంలో నియోజకవర్గంలో నిరుపేద విద్యార్థులు విద్యలో రాణించే విధంగా డిగ్రీ కాలేజీ ఏర్పాటుకు కృషి చేసినట్లు పేర్కొన్నారు. నిరుపేదలకు ఆరోగ్యశ్రీ ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్ వచ్చే విధంగా, కొడంగల్ -నారాయణపేట ఎత్తిపోతల పథకాన్ని మక్తల్ - కొడంగల్ - నారాయణపేట ఎత్తిపోతుల పథకంగా పేరును మార్పు చేయడంలో తన పాత్ర ఎనలేనిది అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆనంద్ గౌడ్, విగ్నేశ్వర్ రెడ్డి, వాసు, నూరుద్దీన్, ఫయాజ్ ,కల్లూరి గోవర్ధన్, సత్యారం రవికుమార్ , బోయ వెంకటేష్, గుంతలి రవికుమార్, మిస్కిన్ నాగరాజ్, నారాయణ, పెద్దింటి మల్లేష్, గుడెబల్లూరు నాగరాజ్ ,సూర్య కుమార్, బోయ నరసింహ, పీర్ పాషా, వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

రేపు చలో చింతకుంట



ధన్వాడ : మంగళవారం చలో చింతకుంట కార్యక్రమాన్ని విజ యవంతం చేయాలని తెలంగాణ బీడీ, షుగర్ వర్కర్స్ యూనియన్ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్ పిలుపునిచ్చారు. శనివారం ధన్వాడ మండల కేంద్రంలో రెడ్డి బీడీ ఖార్కానాలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు . పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 1000 బీడీలకు రూ. 600లు పెంచేందుకు యాజ మాన్యం ముందుకు రావాలని కోరారు. సీఐ టీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రాం మాట్లాడారు. కార్యక్రమంలో బీడీ కార్మికులు సెమినా బేగం, నీలమ్మ, కుసుమమ్మ ,ఎరుకల చంద్రప్ప ,ఇందిరమ్మ, నరసమ్మ , నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

- జిల్లా అధ్యక్షుడు మాచర్ల ప్రకాష్
- గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసుకోవాలి



గట్టు : మండలంలోని బల్గేర గ్రామంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం గట్టు మండల కన్వీనర్ బల్గేర మోజేష్ అధ్వర్యంలో ఆదివారం అంబేద్కర్ జ్ఞాన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షుడు మాచర్ల ప్రకాష్ మాట్లాడుతూ దళితులు ఈ భారత దేశ మూలవాసులని, వారు మహారాజుల పరిపాలన చేయడం జరిగిందని అన్నారు. ఐదవ దశాబ్దం తర్వాత బ్రాహ్మణ వర్గం , మనస్మృతి గ్రంథంతో కుల వ్యవస్థ వచ్చిందని తరతరాలుగా దళితులను అం టరాని వారిగా చేశారని, చరిత్ర మనం తెలుసు కోవాలని అన్నారు. డాక్టర్ అంబేద్కర్ ఈ భారత దేశంలో అందరినీ సమానమని, సమానత్వం చేయ డానికి కృషి చేశారని అన్నారు. అన్ని హక్కుల అవకా శాలు ఇచ్చినప్పటికీ దళితులు ఇంకా సామాజికంగా, ఆర్థికంగా రాజకీయంగా వెనకబడి పోతున్నారని అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని దళితుల ఐక్యత కావాలని , అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సంసిద్ధులు కావాలని పిలుపునిచ్చారు. దళితవాడను ప్రత్యేక గ్రామపంచాయతీలు చేస్తే 10 ఏళ్లలో దళితులు అభివృద్ధి చెందుతారని అన్నారు. హక్కుల కోసం నిరంతరం ఐక్యమత్యంతో ఉండి పోరాడాలని అ న్నారు. ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగం ఇంట్లో పెట్టుకొని చదవాలని పేర్కొన్నారు. మన అభివృద్ధి కోసం మనమే నాయకత్వాన్ని వహించాలని అ న్నారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం బల్గేర గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా సిమోను, ఉపాధ్యాక్షులుగా రవి, ఉపాధ్యక్షులుగా పిలిఫ్ , సోష్రల్ మిడియా ఇంచార్జి ఆశోక్ , కార్యదర్శిగా బండారి ప్రసాద్, కార్యవర్గ సభ్యులుగా వంశీ .ఇసాక్ , ప్రసాద్, సందీప్ దయా కర్మ సత్య నంద, శాంతప్ప, వినోధ్‌లను ఎన్ను కున్నారు. ఈ కార్యక్రమంలో యేసు, బాబు, మోహన్, ప్రవీణ్, మధు, రజెష్, ప్రదీప్, దయాకర్, నర్సింహులు, వినోద్ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, సామెల్, సునంద్, వినోధ్ తదితరులు పాల్గొన్నారు.